## 18

# ఐగుప్తు మరియు ఐతియోఫియా: కించపరచబడినది మరియు అనాథగా చేయబడినది

## (యెషయా 20)

అష్షూరు రాజైన సర్గోను తర్తానును పంపగా అతడు అష్డోదునకు వచ్చిన సంవత్సరమున అష్డోదీయులతో యుద్ధముచేసి వారిని పట్టుకొనెను. ఆ కాలమున యెహోవా ఆమోజు కుమారుడైన యెషయా ద్వారా ఈలాగు సెలవిచ్చెను – నీవు పోయి నీ నడుముమీది గోనెపట్ట విప్పి నీ పాదములనుండి జోళ్లు తీసివేయుము. అతడాలాగు చేసి దిగంబరియై జోళ్లు లేకయే నడచుచుండగా, యెహోవా – నా సేవకుడైన యెషయా ఐగుప్తును గూర్చియు కూషును గూర్చియు సూచనగాను సాదృశ్యముగాను మూడు సంవత్సరములు దిగంబరియై జోడు లేకయే నడచుచున్న ప్రకారము అష్షూరు రాజు చెరపట్టబడిన ఐగుప్తీయులను, తమ దేశమునుండి కొనిపోబడిన కూషీయులను, పిన్నలను పెద్దలను, దిగంబరులనుగాను చెప్పులు లేనివారినిగాను పట్టుకొని పోవును. ఐగుప్తీయులకు అవమానమగునట్లు పిరుదులమీది వస్త్రమును ఆయన తీసివేసి వారిని కొనిపోవును. వారు తాము నమ్ముకొనిన కూషీయులను గూర్చియు, తాము అతిశయకారణముగా ఎంచుకొనిన ఐగుప్తీయులను గూర్చియు విస్మయమొంది సిగ్గుపడుదురు. ఆ దినమున సముద్రతీర నివాసులు – అష్షూరు రాజు చేతిలోనుండి విడిపింపబడవలెనని సహాయముకొరకు మనము పారిపోయి ఆశ్రయించినవారికి ఈలాగు సంభవించినదే, మనమెట్లు తప్పించుకొనగలమని చెప్పుకొందురు.

### పరిస్థితి (20:1)

20వ అధ్యాయంలోని ఈ ఒక్క పేరాగ్రాఫులో ఒకే ఒక అధ్యాయంగా అంతటితో కలిపి ఒక ప్రత్యేకతను సంతరించుకుంటుంది, "తర్తాను అష్డోదునకు వచ్చిన సంవత్సరమున" (1 వచనం). "సైన్యాధిపతి" (*tartan*) ఈ పదం బహుశ అక్కదాను భాషయైన *turtanu* నుండి వచ్చింది. ఈ మాట రాజు తర్వాత అధికార హోదాను సూచించుచున్నది (అలాంటప్పుడు అష్షూరు వాడైన IIవ సార్గను). 2 రాజులు 18:17లో రాజైన సన్హెరీబు హిజ్కియా రాజు నొద్దకు దూతగా పంపిన అధికారికి మూడు పదాలు యివ్వబడినవి: "తార్తాను," "రబ్సారీస్," మరియు "రబ్షాకే." "రబ్సారీస్" అనేది అష్షూరుకు సంబంధించిన ప్రాముఖ్యమైన రాచకార్యాలను నిర్వహించేవాడు. "రబ్షాకే" అనే పదం అష్షూరునకు సంబంధించినదే, బహుశ దానికి అర్థము "గిన్నెనందించువాడు" అని (చూడు యెషయా 36).

"అష్షూరు రాజు సర్గోను" లేదా సార్గన్ II (క్రీ.పూ. 722–705), ఇతడు అష్షూరు రాజుల్లోకెల్లా చాలా గొప్పవాడు. ఇతడు బైబిలంతటిలో ఒకే ఒకసారి ప్రస్తావించబడినాడు. అష్షూరు రాజైన సర్గొను అష్డోదు అనే పట్టణం పై పోరాడ్డానికి పంపియున్నాడు. అతడు వెళ్ళి

దాన్ని పట్టుకున్నాడు. (ఇది ఫిలిష్తీయాలోని ఐదు ప్రాముఖ్యమైన పట్టణాలలో ఒకటి) షాబాకేకు ఒక కీలుబొమ్మ రాజును సింహాసనాసీనునిగా చేసి అధికారం తన హస్తంలో ఉంచుకున్నాడు. అష్డోదు అష్షూరు పై తిరుగుబాటు చేసినప్పుడు కూషు (ఇతియోఫియా) దీంట్లో ఈ తిరుగుబాట్లో ఎంతో చురుగ్గా పాల్గొన్నది. ఈ సంఘటనలన్నీ క్రీ.పూ. 713లో ప్రారంభమై క్రీ.పూ. 711లో ముగిశాయి. అప్పుడు అష్డోదు అష్షూరువారికి లొంగి పోయాడు.

సర్గోను II అష్డోదును పట్టుకున్న విషయం అష్షూరులోని అతని ప్రాంతమునుండి వెలువడిన ప్రతులనుండి ధృడపరచబడింది. అది యిలా ఉన్నది,

> అష్డోదురాజైన అజురీ అనేవాడు తన పొరుగువాడైన అష్షూరురాజైనవానికి కప్పము చెల్లించకుండ ఎగగొట్టడానికి యోచించి ఒక ఎత్తుగడచేసి తిరుగుబాటుతో కూడిన ఒక సందేశాన్ని పంపిస్తున్నాడు. అతడు చేసిన అవివేకపు చెడుకార్యానికి ఆ దేశపు ప్రజలు లేక నివాసుల మీద అతడు పరిపాలించకుండ అతన్ని తొలగించివేశాను. ... ఆ తర్వాత నేను అష్డోదు, గాదు (*Gi-im-tu*) మరియు అషుడుడిమ్ అనే పట్టణాలను చెరగొని పట్టుకున్నాను.[1]

## సూచన (20:2-6)

"దిగంబరియై జోళ్లులేకుండ" నడవవలసిందిగా యెషయాకు దేవుడు ఆజ్ఞాపించినాడు (2 వచనం). ఇక్కడ ఈ సందర్భంలో యెషయా ప్రదర్శించింది ఒక "ఉపమాన నాటిక." ఒకవేళ అతడు నిజంగా దిగంబరిగా నడిచాడా లేదా అన్నది కొంత అనుమానంతో కూడిన విషయం. బహుశ యెషయా తన మొలకు ఒక గోచిపెట్టుకొని తిరిగియుండవచ్చు. అది పట్టబడిన బందీల జీవన వైఖరి అది. క్రీ.పూ. ఎనిమిదవ శతాబ్దంలో ఆ విధంగానే ప్రజల అలవాట్లుండేవి.[2] ఈ విధంగా యెషయా ధరించుకోవవడం అనేది యెషయా సూచన ప్రాయంగా చేసిన కార్యము. ఇంకా యితర ప్రవక్తలైన యిర్మీయా, యెహెజ్కేలు వారి వారి సందేశాలకనుగుణ్యంగా వారి వస్త్రాధారణ, వేషధారణ ఉండేది.[3]

3వ వచనం నుండి 5వ వచనం వరకు యెషయా నటనను గురించి వివరణ ఉన్నది. ఐగుప్తు మరియు కూషు (ఇతియోఫీయా) చెరగొని పోబడువారిగాయున్నారు. "ఐగుప్తీయుల అవమానము" అనబడియున్నది. దీనికి మూల పదము 4వ వచనంలో "అవమానము" అనే మాటనే "దిగంబరత్వం" అని 2 వచనంలో పిలుస్తారు.

అష్డోదు ఓడిపోయినప్పటినుండి మూడు సంవత్సరాలకాలం యూదా ప్రజలకు సూచన ప్రాయమైన హెచ్చరికనివ్వడానికి యెషయా జీవించాడు. కించపరచబడుట, అనాథగా చేయబడుట అనే సందేశం మొట్టమొదటిగా ఐగుప్తునకందించబడింది. రెండవదిగా యూదాకు కూడ యివ్వబడింది. అంటే అది ఐగుప్తుతో సంధిచేసుకున్నది కాబట్టి, "మనమెట్లు తప్పించుకొనగలము" అంటూ ప్రజలు అడుగుదురు (6 వచనం), ఎవరైనా సరే వారు ఐగుప్తును నమ్ముకొనియున్నట్లయితే వారికి తప్పించుకొను మార్గం లేదు. వారు వారి సహాయం కోసం తప్పుడు స్థలంలో వెదకుచున్నారు. వారు కూడ పడిపోతారు, చెరగొనబడతారు. వారు సహాయం కోసం యెహోవా వైపు చూడవలసింది సుమా!

సూచనలు

[1]James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament*, 3d ed. (Princeton: Princeton University Press, 1969), 286. [2]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 172; 2 సమూయేలు 6:14, 20 కూడ చూడు. [3]ఉదాహరణకు చూడు, యిర్మీయా 13:1-11; 19:1-3; 27:2-12; 32:6-15; యెహెజ్కేలు 4:1-3, 4-8, 9-13; 5:1-4; 37:16-23.

# వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

## ❖❖❖ "దిగంబరిగా" ప్రవచించుట ❖❖❖ (20వ అధ్యాయం)

ఈ చిన్న అధ్యాయంలో, దేవుడు యిచ్చిన సూచనలను యెషయా తూచతప్పక ఆచరణలో ఉండి జీవించవలసియున్నది. అతనికిలా చెప్పబడింది, "ఆ కాలమున యెహోవా ఆమోజు కుమారుడైన యెషయా ద్వారా ఈలాగు సెలవిచ్చెను – నీవు పోయి నీ నడుముమీది గోనెపట్ట విప్పి నీ పాదములనుండి జోళ్లు తీసివేయుము. అతడాలాగు చేసి దిగంబరియై జోళ్లు లేకయే నడచుచుండగా" (2 వచనం). దాదాపు మూడు సంవత్సరాల వరకు అతడు, ఒక బానిసలా, చిరునగ్నంగా, ఏదో ఒక గోచీ ధరించి ప్రజలకు కనబడవలసియున్నది. ఈ విధంగా అతడు చేయడంవల్ల కూషు దేశానికి ఐగుప్తు దేశానికి వ్యతిరేక సూచనగా అతడు నడచుకోవాలి. ఈవిధంగా యితడు ప్రవర్తించడం ఒక సందేశాన్ని అందిస్తుంది. అదేమనగా ఐగుప్తులో చెరగొనబడినవారు, కూషులో చెరలోయున్నవారు, వారు పెద్దలేగాని, పిల్లలేగాని, దిగంబరులు, పాదరక్షలు లేనివారు వారంతా చెరకు కొనిపోబడతారు. దేవుడు పాపాన్ని ఎలా చూస్తున్నాడో అన్న విషయాన్ని అసామాన్యమైన ఆజ్ఞ ఏమి చెబుతుంది?

*పాపాన్ని బహిరంగంగా గద్దించిన సందర్భాలున్నవి అని అది చెబుతుంది.* యెషయా ప్రజలముందు యిలాంటి వేషధారణతో ఊరేగుతున్నాడంటే అదేమని నిర్ధారిస్తుందంటే దేవుడు పాపాన్ని శిక్షించకుండ వదిలిపెట్టడు అని, దుష్టత్వం దేవుని కఠిన హస్తంలోకొస్తుంది, అది శిక్షింపబడుతుంది.

*పాపాన్ని నిత్యం నెట్టివేయాల్సిందే, త్రోసివేయవలసిందే అని అది చెబుతుంది.* ఇదేదో అప్పటికప్పటికి ఒక్కసారి మాత్రమే చెప్పబడింది కాదు; అది మూడు సంవత్సరాలు జరుగుతునేయుండాలి. యెషయా ప్రజలముందు దేవుని సందేశాన్ని ప్రజలకు అందిస్తూనే ఉంటాడు, అది వారు వినాలి, తప్పక అనుసరించాలి.

*పాపం యొక్క సిగ్గును ప్రత్యక్షంగా కనబర్చాలి.* ఒక బానిసగా కనబరచుకొంటూ తిరగమని దేవుడు యెషయాకు చెప్పినప్పుడు అతడు అలా చేయడం ఎంత కష్టమైన పని అన్న సంగతి మనం గ్రహించలేనంతగా ఉన్నది కాని ఐగుప్తు మీదికి, కూషు మీదకు వచ్చిపడుతున్న సిగ్గు తలవంపులను గురించి ఆలోచించినట్టయితే దేవుడు యిలాంటి దృశ్య రూపక సాధనాలను వాడుతూ రాబోవు విపత్తు గురించి చెప్పడం ఎంత సరైన ఆవశ్యకమైన విషయమో అర్థమవుతుంది. కొన్ని కొన్ని అత్యవసర పరిస్థితులు అంతకంటె అత్యవసర కార్యాలకు దారితీస్థాయి సుమా!

కేవలం వాక్యాన్ని నీతిని గురించి బోధించండి అంటూ దేవుడు తన సేవకులను పురమాయించడమేకాదు గాని; కొన్నిసార్లు, దుఃఖాన్నీ, బాధను, వేదనను కూడ వ్యక్తం చేయవలసిందిగా, పాపానికున్న భయంకర స్వభావాన్ని లోకానికి కనబర్చడానికి కూడ వారిని వాడుకుంటాడు. ప్రకటించడమంటే, అనుకున్నంత సులువైన పనికాదు గాని తప్పని సరిగా చేయవలసిన విషయం. పాపాన్ని బహిరంగంగా గద్దించడానికి పాపాన్ని పరిపూర్తిగా ద్వేషించడానికి దానిలోని సిగ్గు బహిర్గతం చేయడం కోసం దేవుడు యెషయాను వాడుకున్నాడు.

ఈ రోజుల్లో క్రైస్తవులు కూడ యెషయా విధానాన్ని అనుసరించాలి. మనంకూడ ఒక బానిసలాంటి దుస్తులు ధరించి కనబడవలెనని దేవుడు అడుగకపోవచ్చేమోగాని, పాపముపై దేవుని శిక్షను గూర్చి మాత్రం తప్పక ప్రకటించాలి. ఎఫెసీయులకు 5:11, 12లో పౌలు యిలా వ్రాస్తున్నాడు: "నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారైయుండక వాటిని ఖండించుడి. ఏలయనగా అట్టి క్రియలు చేయువారు రహస్యమందు జరిగించు పనులను గూర్చి మాటలాడుటయైనను అవమానకరమై యున్నది."

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ సర్గోను II ❖❖❖
### (20:1)

బైబిలులోని 20వ అధ్యాయంలోని అష్షూరు వాడైన సర్గోను II ను గురించిన వివరణ అనేక సంవత్సరాలుగా అలాగే నిలిచిపోయింది. ఎంతో కాలంగా చరిత్రకారులు చెప్పినదేమంటే యిది బైబిల్లో జరిగిన పొరపాటు, అష్షూరు యొక్క అనేక మంది రాజులు వారికి తెలుసు: తిగ్లత్పిలేసెరు III, షల్మానెసెరు V, సన్హెరీబు మరియు యింకా యితరులు. ఇక్కడ సర్గోను గురించి ప్రస్తావించడం కొంత అలజడి రేకెత్తించింది.

1843లో ఫ్రెంచి దేశానికి చెందిన భూగర్భ పరిశోధకుడు Paul Emile Botta అనునతడు కోర్సబాద్ అనే ప్రదేశానికి తనతో పనిచేసే పనివారలు జట్టును తీసుకెళ్ళినాడు. ఆ భూభాగం కొన్ని పురాతన ప్రతులు నీనెవె దగ్గర ఉన్నది. Botta గారి పనివారి జట్టు సర్గోను యొక్క రాజమందిరం, సర్గోను దేవాలయం మరియు సర్గోను యొక్క దస్తావేజులు త్రవ్వి వెలికి తీశారు. అలాంటప్పుడు అష్షూరు చక్రవర్తి అనబడిన సర్గోను గురించి ఎలాంటి అపోహలు అనుమానాలు తలెత్తనివ్వ లేదు.

అష్షూరు రాజుల జాబితాలో సర్గోను పేరు ఎందుకు చేర్చబడలేదంటే (క్రీ.పూ. 721-705), దానికి కారణం అతడు బలవంతంగా, దౌర్జన్యంగా సింహాసనాన్ని ఆక్రమించుకున్నాడు. అష్షూరులు అతనిని న్యాయమైన రాజుగా గుర్తించలేదు.

ఫారిస్‌లోని లవరే మ్యూజియంలో Botta తన స్వదేశమైన ఫ్రాన్స్‌కు ఎత్తుకొనిపోయిన సర్గోనుకు సంబంధించిన వివరాలు, దస్తావేజులు, వస్తు సామాగ్రి ఉన్నాయి, ఈలాంటి వాటిని చూస్తున్నప్పుడు బైబిలు సత్యాలను, చరిత్రను తప్పుపట్టాలని ప్రయత్నించే వారి ప్రయత్నాలన్ని ఎలా నిష్ఫలమవుతాయో గ్రహించవచ్చు.